క్లుప్తంగా

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



సత్తెనపల్లి(ముప్పాళ్ళ): ఎస్టీయూ ఏపీ సత్తెనపల్లిశాఖ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్‌ను సత్తెనపల్లి డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి వి.వెంకటేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. ముందుగా ఎస్టీయూ సంఘ సభ్యులు ఉపవిద్యాశాఖధికారి వి.వెంకటేశ్వరరావు, ఎంఈఓ ఏ.శ్రీనివాసరావులను కలిసి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయూ ఏపీ సత్తెనపల్లి మండలశాఖ అధ్యక్షుడు ఎస్.ఎమ్.ర హమాన్, ప్రధాన కార్యదర్శి కె.సురేష్, సాల్మన్‌రాజు, రాజు, చిన్నసుభాని, ప్రేమ్‌కుమార్, ఎస్టీయూ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

అచ్చంపేట: విక్టరీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కాలనీలోని లూథరన్ చర్చి వద్ద బుధవారం ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వైద్య బృందం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ట్రస్టీ సందెపోగు లక్ష్మణ బాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దివంగత నాయకులు సందెపోగు సత్యం, సందెపోగు కోటయ్యల జ్ఞాపకార్థం శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పొరలు, శుక్లాల సమస్యలకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పింఛన్ల పంపిణీ

పెదకూరపాడు: వైఎస్సార్ సీపీ ఆధ్యాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి మండలంలోని జలాల్ పురం సచివాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్లను మంగళవారం పంపిణీ చేశారు. సర్పంచ్ మాదిరెడ్డి సుజాత, పరిపూర్ణరెడ్డితో కలసి లబ్ధిదారులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆజీజుల్ రహమాన్, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

రేపు పింఛన్ల పంపిణీ

క్రోసూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నూతన పింఛన్‌దారులకు నగదు పంపిణీ చేయనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో పి.శివరామయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద యం 9గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వలంటీర్లు పాల్గొనాలని ఆయన తెలిపారు.

బాలింతలకు, గర్భిణులకు మెరుగైన సేవలందించాలి

పీహెచ్‌సీ వైద్యాధికారి రమాదేవి



సిమ్‌కార్డులు అందజేస్తున్న వైద్యాధికారి

ముప్పాళ్ళ: గర్భిణులకు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలందించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి పి.రమాదేవి చెప్పారు. స్థానిక పీహెచ్‌సీలో ఆశ కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశంలో వైద్యాధికారి రమాదేవి మాట్లాడుతూ గర్భధారణ నిర్ధారణ కాగానే వారి వివరాలు ఆన్‌లైన్ పొందుపరచాల్సి ఉంటుందన్నారు. వారికి వైద్య సేవలందించేలా బాధ్యత ఆశ కార్యకర్తలదేనన్నారు. పీహెచ్‌సీలోనే కాన్పుల సంఖ్య మరింత పెంచాలన్నారు. జలుబు, దగ్గు, జ్వరం ఉంటే రక్తపరీక్షలుచేసి వారికి వైద్య సేవలందించాలని సూచించారు. భాగంగా ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను, సిమ్‌కార్డులను వైద్య సిబ్బందికి అందించారు. సీహెచ్‌ఓ ఆంజనేయులు, హెచ్‌విలు పీటర్‌డానియేన్, నాగమల్లేశ్వరరావు, జోస్పిన్‌రాణి, భవానికుమారి, ఏఎన్‌ఎమ్‌లు, ఎమ్‌ఎల్‌హెచ్‌పీలు, యుడీసీ సీతారామిరెడ్డి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీవారి దివ్య దర్శనానికి తరలిన భక్తులు

ముప్పాళ్ళ: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీవాణి ట్రస్ట్ వారి నిధులతో మండలంలోని చాగంటివారిపాలెం ఎస్టీ కాలనీ వాసులకు ఉచిత శ్రీవారి దర్శనంకు మంగళవారం బయలుదేరారు. చాగంటివారిపాలెంలోని ఎస్టీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం భక్తులకు వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారి సన్నిధికి శ్రీవారి దివ్యదర్శనానికి సమరసత సేవా ఫౌండేషన్ పర్యవేక్షణలో ఉచిత బస్సు ఏర్పాటు చేశారు.

అర్హతే సంక్షేమానికి ప్రామాణికం

మంత్రి అంబటి రాంబాబు



పట్టణంలోని 20వ వార్డులో లబ్ధిదారులకు పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి(ముప్పాళ్ళ): ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకం పొందేందుకు అర్హతే ప్రామాణికమని, వివక్షతలేని సంక్షేమ పాలనతో జనరంజక పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. సత్తెనపల్లి పట్టణంలోని11వ సచివాలయ పరిధిలో 20వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం జరిగింది. వార్డు పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారం చూపుతూ ముందుకు సాగారు. మూడేళ్ళ కాలంలో వారికి ప్రభుత్వం నుంచి అందిన సాయంతో కూడిన పత్రాన్ని అందిస్తూ, సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ కార్యక్రమం కొనసాగించారు. గత మూడేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. నవరత్నాల ద్వారా రూ.8.12 కోట్ల సాయం అందించడం జరిగిందన్నారు. వీటిల్లో సంక్షేమ పథకాలకు రూ.7.80కోట్లు కాగా, అభివృద్ధి పనులకు రూ. 32.89లక్షలు మంజూరయ్యాయన్నారు. వార్డుల్లో సమస్యల పరిష్కారానికి, వసతుల కల్పనకు అనేక విధులు వెచ్చించామన్నారు. 14వ ఆర్థిక సంవత్సరంలో సీసీ రోడ్డు పనులకు గాను 13.97లక్షల పనులు, 15వ ఆర్థిక సంవత్సరంలో సీసీరోడ్డులకు గాను 4.6లక్షలు, డ్రైయిన్‌ల నిర్మాణానికి గాను రూ.3.4 లక్షలు, సాధారణ నిధులు నుంచి సీసీ డ్రైయిన్‌ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్లసాంబశివరావు, స్థానిక కౌన్సిలర్ కూకట్లలక్ష్మీ, కమిషనర్ కొలిమిషమ్మీ, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్‌నాగూర్‌మీరాన్, రమావత్ కోటేశ్వరరావునాయక్, కౌన్సిలర్ అచ్యుతశివప్రసాదు, కూకుట్ల శ్రీను, చిట్టావిజయభాస్కరరెడ్డి, పెండెంబాబురావు, జొన్నలగడ్డ ఆనంద్, వెలుగూరిశరత్, పెద్దింటివెంకటేశ్వర్లు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సామాజిక పింఛన్లు వృద్ధులకు ఆర్థిక భరోసా

మంత్రి అంబటి రాంబాబు



రాజుపాలెంలో పింఛన్ వారోత్సవాల్లో సామాజిక పింఛన్లు అందజేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

రాజుపాలెం: వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, ఇతర వ్యక్తులకు ప్రతీ నెల టంఛన్‌గా అందిస్తున్న పింఛన్‌లు వారి జీవనానికి భరోసా కల్పిస్తుందని రాష్ట్ర జల వనరులశాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. మండలకేంద్రంలో పింఛన్ వారోత్సవాల సందర్భంగా కొత్తగా మంజూరైన సామాజిక పింఛన్‌లను రాష్ట్ర మంత్రి రాంబాబు మంగళవారం పంపిణీ చేశారు. సమావేశానికి మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గతంలో 6617 పింఛన్లు ఉండగా ఈ నెలలో 204 పింఛన్‌లు నూతనంగా మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ నెల నుంచి పింఛన్ దారులకు రూ2750లు అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రస్తానంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మడమ తిప్పకుండా, మాట తప్పకుండా మూడవ విడత పింఛన్‌లు పెంపుదల చేశారన్నారు. ఎన్నికలకు వెళ్లే ముందు మిగిలిన రూ250లు కూడా పెంచి మొత్త రూ3వేలు అందిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల పరిపాలనకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పారదర్శక సుపరిపాలనకు ప్రజలు బేరీజ్ వేసుకుని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసు లింగారెడ్డి, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాస రావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, సర్పంచ్ పులిబండ్ల అశోక్, తోట లక్ష్మీనారాయణ, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, సర్పంచ్‌లు. ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ఉపాధ్యాయినులు, సర్పంచ్, ప్రధానోపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు

నకరికల్లు: విద్య దేశాన్ని పురోగతి వైపు దూసుకెళ్లేలా చేస్తోందని ప్రధానోపాధ్యాయుడు మేదరమెట్ల స్వామి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అమ్మ సావిత్రిబాయి పూలే మహిళా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీ మెయిన్‌పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత మేదరమెట్ల స్వామి, ఉపాధ్యాయినిలను మంగళవారం ఘనంగా సన్మానించారు. ముందుగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ పరసా అంజమ్మ మాట్లాడుతూ మహిళలు విద్యతో పాటు ఎంచుకున్న రంగాల్లో రాణించడానికి కారణం ఆనాడు సావిత్రిబాయి పూలే చేసిన శ్రమ, కృషి ఫలితమేనని అన్నారు. వివిధ విభాగాల్లో పురుషులకు ధీటుగా రాణిస్తున్న మహిళలను సన్మానించడం వారికి ఎంతో ప్రోత్సాహాన్నిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళా రిజర్వేషన్‌కు న్యాయం జరిగిందన్నారు. హోంశాఖ, వైద్య ఆరోగ్యశాఖ లాంటి కీలక ఉన్నతపదవులు మహిళలకు ఇవ్వడం మహిళల పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న అపారమైన విశ్వాసం, నమ్మకం కారణమన్నారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు డాక్టర్ షేక్.హుస్సేన్, పీడీఎం జిల్లా కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి, అమ్మ సావిత్రిబాయిపూలే మహిళా సేవా ఫౌండేషన్ అధ్యక్షురాలు చేవూరి అన్నపూర్ణ, ఉపాధ్యక్షురాలు,షేక్.మస్తాన్‌బి, కార్యదర్శి లక్ష్మి తిరుపతమ్మ, ట్రెజరర్ చేవూరి వెంకటలక్ష్మి, మల్లేశ్వరి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టుబడ్డ వాహనానికి బహిరంగ వేలం

సత్తెనపల్లి(ముప్పాళ్ళ): ఎక్సైజ్ కేసులో పట్టుబడ్డ బజాజ్ ఆటోకు పల్నాడు జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేర ఈనెల 4వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు రూరల్ ఎస్సై పి.బాలకృష్ణ మంగళవారం తెలిపారు. 2019 మోడల్ గల బజాజ్ ఆటోకు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ విలువ రూ.90,000 లుగా నిర్ణయించారన్నారు. అదనంగా 18% జీఎస్టీ ఉంటుందన్నారు. ఆసక్తిగల పట్టణ ప్రజలు, వ్యాపారులు ఆటో అసోసియేట్ సభ్యులు 10% పాటకు ముందు డిపాజిట్ కట్టవలెనన్నారు. డిపాజిట్ కట్టి ఆక్షన్‌లో పాల్గొన్న సభ్యులకు తిరిగి డిపాజిట్ అమౌంట్ ఇవ్వబడును. పాటలో పాల్గొన దలచిన వారు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తెగుళ్ల నివారణకు సూచనలు పాటించాలి

ఉద్యానవన శాఖాధికారి సీహెచ్ జనని



ఫణిదంలో మిరప పంటను పరిశీలిస్తున్న ఉద్యానవన శాఖాధికారి సీహెచ్ జనని

సత్తెనపల్లి(ముప్పాళ్ళ): మిరప పంటలో నల్లతామర పురుగు కనిపిస్తోందని, వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని సత్తెనపల్లి డివిజన్ ఉద్యానవన శాఖాధికారి సీహెచ్‌జనని చెప్పారు. మండలంలోని ఫణిదం గ్రామంలో డా.వైఎస్సార్ తోటబడి కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మిరప పంటను పరిశీలించి నల్లతామర నివారణపై పలు సూచనలు చేశారు. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు బవేరియాబస్సియానా /వర్టీసీలియంలకాని 5గ్రా. మరియు సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్ 20గ్రా. లీటరు నీటికి జిగురుతో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. వేపనూనె 3000 పీపీఎం లేదా 1500 పీపీఎం 2. మి.లీ లీటరు నీటికి జిగురు తో కలిపి పిచికారీ చేయాలన్నారు. వేపనూనె ఇతర పురుగు మందులతో కూడా కలిపి పిచికారీ చేసుకోవచ్చన్నారు. పిప్రోనిల్+ఇమిడాక్లోప్రిడ్ 0.3గ్రా. లీటరు నీటిని జిగురుతో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. నీలిరంగు జిగురు అట్టలను ఎకరానికి 40–50 వరకు మొక్క ఎత్తుకు దగ్గరగా పెట్టుకోవడం ద్వారా తల్లిపురుగుల ఉధృతిని తగ్గించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యానవశాఖ సహాయకులు బి.వెంకటేశ్వరరావు, ఎమ్ఎస్‌కే షహనాజ్ , రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



గురుకుల పాఠశాలలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బోధనా సిబ్బంది, విద్యార్థినులు

ముప్పాళ్ళ: మాదల గ్రామంలో గల మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ బాలికల గురుకుల సంక్షేమ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా విద్యార్థినులకు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర తెలిపేలా నృత్య ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మిరియాల వెంకటేశ్వరరావు, రాజారెడ్డి, ఏటీపీ షేక్‌సమీరబేగం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సత్తెనపల్లి పట్టణంలో....

పట్టణంలోని ప్రజ్ఞ స్కూలులో సావిత్రిబాయి పూలే 192వ జయంతిని బీసీ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయినీ, రచయిత్రి అయిన సావిత్రిబాయి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. కుల, మతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణీ అని అన్నారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఏకై న స్త్రీమూర్తి సావిత్రిబాయి అన్నారు. తన భర్తతో కలిసి 1848 జనవరి1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. సమాజంలో కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలా మంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావుపూలే భార్యగా మాత్రమే తెలుసు, కానీ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసి తొలితరం మహిళా ఉద్యమకారిణి అని చెప్పారు. పాఠశాలలోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్తిపాటి హరేకృష్ణ, దుగ్గిభద్రయ్య, గుంటూరుతులసీరామ్, వేపూరిపుల్లారావు, పల్లపుధర్మారావు,కాలమాలకుమార్, మారెళ్ళచిరంజీవి, చింకాఅంకమ్మరావు, గుంజివిజయ్, గుంటూరుగోవిందు, విప్పర్లకొండలు, కుమ్మరిదస్తగిరి, ప్రజ్ఞస్కూల్ డైరెక్టర్‌శ్రీనివాసరావు,లక్ష్మీప్రియ,పి.హరేరాంబాబు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

సత్తెనపల్లి(ముప్పాళ్ళ): సావిత్రిబాయి పూలే జయంతి రోజును మహిళా ఉపాధ్యాయిని దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలని న్యాయవాది, జైభీమ్‌భారత్‌పార్టీ సత్తెనపల్లి కన్వీనర్ జొన్నలగడ్డ విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎనిమిదవ వార్డులోని డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయిపూలే 192వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే


పెదకూరపాడు: భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 192 జయంతి కార్యక్రమాన్ని మండలంలోని లగడపాడు ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏస్టీయూ నాయకులు పీవీడీ ప్రసాద్ మాట్లాడుతూ.. బాలిక విద్యాభివృద్ధికి పూలే ఎంతో కృషి చేశారన్నారు. లగడపాడు గ్రామ సంక్షేమ సంఘం నాయకులు చిల్లపల్లి సత్యం, అనుముల వెంట్రావు మాట్లాడుతూ సాంఘిక దురాచారాలపై నిరంతం పూలే పోరాడారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మిని సత్కరించారు.

ఘనంగా సావిత్రబాయి పూలేకు నివాళి


అచ్చంపేట: స్త్రీ విద్యాభివృద్ధికి పాటుపడిన సావిత్రిబాయి పూలే 192వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం అంబేడ్కర్ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధి తిరువాయిపాటి ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లీఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు శిఖా నరసింహరావు, ట్రస్టు సభ్యులు చిలా విజయ్, నందమూరి వెంకటేశ్వర్లు, రామకృష్ణ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ జోత్స్నదీప్తి విద్యార్థులతో కలిసి సావిత్ర బాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. డీబీఆర్సీ జిల్లా కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, ఉపాధ్యాయులు, డీబీఆర్సీ మండల కన్వీనర్ సందెపోగు అశోక్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పూలేను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి


క్రోసూరు : మహిళా విద్యకు పాటుపడిన తొలి ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే అని కేజీబీవీ ప్రిన్స్‌పల్ ఇందిరా ప్రియదర్శిని పేర్కొన్నారు. మంగళవారం సావిత్రీ బాయి పూలే జయంతి కార్యక్రమం కేజీబీవీలో నిర్వహించారు. ప్రిన్స్‌పల్ పాల్గొని, మాట్లాడారు. పూలే మహిళా హక్కుల కోసమే కాకుండా అవినీతి, కుల వ్యవస్థ, అంటరానితనం నిర్మూలనకు పోరాటాలు చేసిందని తెలిపారు. ఆమె పోరాటాల ఫలితంగానే బాలికలు విద్యా వంతులు కావాలని కస్తూర్బాగాంధీ పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులతో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గారపాటి దాసు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీసీ సంఘాల నాయకులు



కస్తూర్బా పాఠశాలలో పూలే చిత్రపటానికి విద్యార్థినుల నివాళి



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

కోలాహలంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



పట్టణంలోని మూడవ వార్డులో ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న గీతాహాసంతి

సత్తెనపల్లి(ముప్పాళ్ళ): సత్తెనపల్లి పట్టణం, మండలంలోని పలు గ్రామాలతో పాటుగా ముప్పాళ్ళ మండలంలోను వైఎస్సార్ సంక్రాంతి గ్రామీణ ముగ్గులపోటీలు కోలాహలంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. పట్టణంలోని 3వ,7వ ,8వ వార్డుల్లో జరిగిన ముగ్గుల పోటీలను ఉమెన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డైరెక్టర్ డా.గీతాహాసంతి పరిశీలించారు. ఆయా పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరనాయక్, కౌన్సిలర్ అచ్యుతశివప్రసాదు, వైఎస్సార్ సీపీ నాయకులు దేవరశెట్టిరవికుమార్, రేపూడిరవితేజ, నాగూర్ మీరా,తుమ్మల వెంకటేశ్వరరావు, ఘని, ఖలీల్, పెద్దింటివెంకటేశ్వర్లు, ఆకుల రమేష్, శెట్టిఆనంద్ పాల్గొన్నారు.

ముప్పాళ్ళ....

మండలంలోని చాగంటివారిపాలెం, తురకపాలెం గ్రామాల్లో వైఎస్సార్ గ్రామీణ ముగ్గుల పోటీలు మంగళవారం జరిగాయి. ఆయా పోటీలను ఎంపీపీ మారూరిపద్మ, ఉమెన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డైరెక్టర్ డా.గీతా హాసంతి పరిశీలించారు. గ్రామస్థాయిలో జరిగిన పోటీలలో 125 మంది మహిళలు పాల్గొన్నారు. పోటీలలోని విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎమ్‌జెఎమ్‌రామలింగారెడ్డి, అన్నపురెడ్డిసాయిరెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, పీలాలక్ష్మయ్య, చక్కెరలక్ష్మీరెడ్డి, అన్నపురెడ్డినాగార్జునరెడ్డి, మధిరసుబ్బారెడ్డి, పూదోటఅంతయ్య , ప్రాన్సిస్, రాయన్న తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి మండలంలో.....

మండలంలోని భీమవరంలో వైఎస్సార్ గ్రామీణ ముగ్గులపోటీలు మంగళవారం జరిగాయి. ఆయా పోటీలను సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాయపాటిపురుషోత్తమరావు ప్రారంభించారు. మొత్తం 80 మంది మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. పోటీలలో విజేతలైన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కళ్ళంవిజయభాస్కరరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చిలకాజయపాల్, లక్ష్మీనారాయణ, పిచ్చయ్య, భూపతిరావు పాల్గొన్నారు.

మొక్కపాడులో ముగ్గుల పోటీలు

రాజుపాలెం: గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను ప్రోత్సహించేందుకే కనుమరుగవుతున్న ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు మహిళా సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ గీతా హాసంతి అన్నారు. మండలంలోని మొక్కపాడు గ్రామంలో ముగ్గుల పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో 105 మంది పాల్గొన్నారు. గొబ్బూరి మంగమ్మ మొదటి విజేతకు రూ. 3వేలు, రెండవ విజేత నల్లమేకల విజయకుమారికి రూ. 2వేలు, మూడవ విజేత అద్దంకి దివ్య భాను చంద్రికకు వెయ్యి రూపాయలు, నాల్గవ విజేత వై.లక్ష్మీకనకదుర్గ రూ. 500, ఐదవ విజేత బిట్రగుంట వెంకటలక్ష్మీకి కంసోలేషన్ బహుమతులు అందిచారు. విజేతలైన వారికి మండల కన్వీనర వేపూరి శ్రీనివాసరావు, డాక్టర్ గీతాహాసంతి, ఎంపీటీసీ మహబూబీ, పశ్యావుల నరసింహారావు, పశ్యావుల కోటేశ్వరరావు, కండక్టర్ సుభాని, ఎస్‌కె జానీలు గ్రామ స్థాయిలో బహుమతులు అందజేశారు.